క్లుప్తంగా

హస్తకళ వస్తువుల ప్రదర్శన



దంతాలపల్లి: దంతాలపల్లి మండలం దాట్ల గ్రామం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చేత తయారు చేయబడిన హస్తకళ వస్తువులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంజయ్‌కుమార్ శనివారం ప్రారంభించారు. ఉపాధ్యాయులు ప్రభాకర్, మంజూశ్రీ, ప్రేమ్‌కుమార్, యాకసాయి, రిషిత, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

నర్సింహులపేట: ఈనెల 11వ తేదీన టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని పెద్దనాగారం స్టేజీ కేకేఎస్ గార్డెన్స్‌లో నిర్వహించే విద్యా సదస్సును విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో శనివారం విద్యా సదస్సు కరపత్రాలను ఎంఈఓ రాములతో కలిసి ఆవిష్కరించారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం



కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గాయత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, వద్దిరాజు కిషన్, బ్రదర్స్ సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను శనివారం వద్దిరాజు దేవేందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ దార్ల రామ్మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ వెంకయ్య, శ్రీధర్, బాబురావు పాల్గొన్నారు.

ఎండుతున్న వరి పొలాన్ని కాపాడాలి



గార్ల: మండలంలోని పాకాల ఏరు ఎండిపోవడంతో, ఏటి పరివాహక ప్రాంతాల్లో రైతులు సాగు చేసిన వరిపంటలు ఎండిపోతున్నాయని సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశాడు. శనివారం ఆయన మాట్లాడారు. సంబంధిత ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులకు మొర పెట్టుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని పేర్కొన్నాడు.

క్రమం తప్పకుండా చదవాలి



మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు ప్రతిరోజు క్రమంగా సబ్జెక్ట్‌లోని అంశాలను చదవడం ద్వారా ఆందోళన, ఒత్తిడి తగ్గి మంచి జ్ఞాపకశక్తితో పరీక్షలు రాసి మార్కులు సాధించవచ్చని మార్గదర్శి బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్, సైకాలజీ అధ్యాపకులు డాక్టర్ యూ.అరుణ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు పరీక్షలపై ప్రేరణ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇమాముద్దీన్, అధ్యాపకులు జావేద్, శ్రీనివాస్, ఫర్హీన్ నాగేశ్వర్‌రావు, సతీష్, సురేష్, రవి, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలి



తొర్రూరు: ప్రభుత్వ ఆస్పత్రిలో అన్నిరకాల వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ రమేష్ అన్నారు. మండలంలోని ఆయా ప్రాంతాల్లో కుక్కలు, కోతులు ప్రజలను గాయపరుస్తున్న తరుణంలో శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని ఆర్డీఓ సందర్శించారు. పలురకాల వ్యాక్సిన్‌ల స్టాక్, వైద్యంపై ఆరా తీశారు. యాంటీ రేబిస్, యాంటీ స్నేక్ వీనమ్ తదితర వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని ఆర్డీఓకు వైద్యులు వివరించారు. వైద్యులు మీరాజ్, జ్వలిత, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కట్టకు రూ.5 చెల్లించాలి

బయ్యారం: 50ఆకుల తునికాకు కట్టకు రూ.5 చెల్లించాలని కోరుతూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో శనివారం అటవీశాఖ డీఆర్వో రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. కట్టకు రేటు పెంచడంతోపాటు, ఇతర పనులపై గతంలో కంటే 30శాతం మేర రేట్లు పెంచాలనే డిమాండ్‌లను వినతిపత్రంలో పేర్కొన్నారు. నాయకులు వెంకన్న, హోళి, సహదేవ్, రాందాస్, చిన్నవెంకన్న, అశోక్ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

పెద్దవంగర: మండలంలోని బొమ్మకల్లుగ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్‌ఎం రహమాన్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయ వచ్చని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, సత్యం, సతీష్, సురేష్, విజయ్ రాజు, రఘుపతి, సోనీ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: మండలంలోని పర్వతగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాందాస్, ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, రవి, వాణి, రవీందర్, అరుణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: పర్వతగిరిలో..



చిన్నగూడూరు: జెడ్పీహెచ్ఎస్‌లో..



పెద్దవంగర: బొమ్మకల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



డోర్నకల్: బొడ్రాయితండాలో..

డోర్నకల్: మండలంలోని బొడ్రాయితండా ప్రభుత్వ పాఠశాలలో శనివారం పాఠశాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఇందిరారాణి, సర్పంచ్ తేజావత్ గమ్మిరాజు, ఉపసర్పంచ్ భాస్కర్, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటన్న, ఉపాధ్యాయులు సీతారాములు, వెంకటప్పయ్య, కాసు మారెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్ ఇవ్వాలి



కురవి: డిపో మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న సంఘం బాధ్యులు

కురవి: సదరం సర్టిఫికెట్‌లు ఉన్న దివ్యాంగులందరికి బస్సుపాస్‌లు ఇవ్వాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాయకుడు సయ్యద్ ఖాజా అన్నారు. శనివారం స్థానిక జీపీ కార్యాలయంలో జరిగిన దివ్యాంగుల బస్ పాస్ మేళా కార్యక్రమం మహబూబాబాద్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నిర్వహించారు. డిపో మేనేజర్ జంగాల విజయ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమం ఆర్టీసీ సిబ్బంది, సంఘం నాయకులు గౌరమ్మ, మల్లికార్జున్, వెంకన్న, యాకయ్య, ఉపేందర్, పద్మ, మణెమ్మ, అశోక్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలి

నెల్లికుదురు: ఆర్టీసీ బస్సు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూర్ డిపో మేనేజర్ పరిమల ప్రజలను కోరారు. మండలంలోని చిన్ననాగారం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం అవగాహన కార్యక్రమంలో మేనేజర్ మాట్లాడారు. తొర్రూరు నుంచి నెల్లికుదురు మీదుగా కేసముద్రం వరకు ఆర్టీసీ బస్సులను నడిపించి పూర్వ వైభవం తేవాలని మేనేజర్‌ను కోరుతూ వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి, తొర్రూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు నడపాలంటూ వినతి

కేసముద్రం: కేసముద్రం నుంచి గూడూరు, తొర్రూరుకు ఆర్టీసీ బస్సులను నడపాలంటూ ఎంసీపీఐ(యూ)ఆధ్వర్యంలో శనివారం మహబూబాబాద్ డిపో మేనేజర్ విజయ్‌కి వినతిపత్రం అందజేసినట్లు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న తెలిపారు. బిచ్చానాయక్, రమేష్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



గార్ల: సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్



తొర్రూరు రూరల్: కొమ్మనపల్లి తండాలో..

గార్ల: గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతే కేసీఆర్ ప్రభుత్వ ధ్యేయం అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మండలంలోని చిన్నబంజర గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ బి.ఉషా బాలునాయక్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేష్, ప్రసాద్, ప్రవీణ్, మోహన్, తరుణ్, తులసీదాస్, హీరాలాల్, లింగ్యా, ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి మంగీలాల్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే అభివృద్ధి

కురవి: డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సహకారంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటలాలయ్య అన్నారు. శనివారం మండలంలోని రాజోలు గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ మస్తాన్, ఎంపీటీసీ రడం వీరన్న, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్, వీరేందర్, వెంకన్న, సత్యనారాయణ, ఉపేందర్, నాగన్న, యాదగిరి పాల్గొన్నారు.

అంతర్గత రహదారుల అభివృద్ధికి కృషి

తొర్రూరు రూరల్: మారుమూల గ్రామాలు, తండాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు జెడ్పీఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని కొమ్మనపల్లి తండాలో ఈజీఎస్ నిధులు రూ.55 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, సైడ్ డ్రెయినేజీలు, మెటల్ రోడ్డు పనులకు జెడ్పీ ఫ్లోర్ లీడర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పాడ్య రమేష్, ఉప సర్పంచ్ గుగులోతు మంగీ, వార్డు సభ్యులు భీముడు, గుగులోతు రవి, బీఆర్ఎస్ అధ్యక్షుడు బాసు, నాయకులు మోహన్, గుగులోతు రవి, మల్లేష్ పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న విజయసారథి

కురవి: రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ నుంచి బయ్యారంలో ప్రారంభమై ఏప్రిల్ 5వ తేదీ వరకు చేపట్టబోయే ప్రజాపోరు పాదయాత్రను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ సమావేశం బుడమ వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన రాష్ట్ర విభజన హామీలైన బయ్యారంలో ఉక్కుపరిశ్రమ, ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీలను అమలు చేయలేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పడి 9ఏళ్లు దాటుతున్నా నేటికి హామీలు అమలు చేయకపోవడంతో అభివృద్ధికి నోచుకోవడంలేదని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, మండలాల కార్యదర్శులు కర్నం రాజన్న, గంజి శేషాద్రి, నాయకులు శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, సమ్మయ్య, స్టాలిన్, రమేష్, రామ్మూర్తి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

నేడు ప్రవేశ పరీక్ష

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్ సీఓఈ, డిగ్రీ కళాశాలల్లో 2023–24 విద్యా సంవత్సరానికి ప్రవేశ పరీక్షలు ఈనెల 5వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నట్లు గురుకులాల కోఆర్డినేటర్ కె.ప్రత్యూష శనివారం తెలిపారు. ఇంటర్ ప్రవేశ పరీక్ష సమయం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు, డిగ్రీ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలు మహబూబాబాద్, తొర్రూర్, కేసముద్రం ఇనుగుర్తి, మరిపెడ, తొర్రూర్–2, నర్సింహులపేటలోని ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఇంటర్ ప్రవేశ పరీక్ష జరుగుతాయని, డిగ్రీ ప్రవేశ పరీక్ష తొర్రూరు కేంద్రంలోని ఒక్క సెంటర్‌లో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని, పరీక్షకు గంట ముందే విద్యార్థులు హాజరుకావాలన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



పూజలు చేస్తున్న అర్చకులు

మహబూబాబాద్ రూరల్: త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్‌స్వామివారి మంగళాశాసనాలతో శ్రీవారి అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు మహబూబాబాద్ మండలంలోని అనంతాద్రిలో శనివారం రాత్రి ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా శ్రీస్వయంభూ జగన్నాథ వేంకటేశ్వరస్వామివారి శ్రీవారి పూజా కార్యక్రమాలు శ్రీమాన్ గొడవర్తి శ్రీనివాసాచార్యులు యాజ్ఞిక నిర్వహణలో, ఆలయ ట్రస్టీ నూకల రామచంద్రారెడ్డిజ్యోతి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి చక్రధరాచార్యులు, ట్రస్టు సభ్యుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి.

వైభవంగా శ్రీవారి కల్యాణం

జిల్లా కేంద్రంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీవారి బ్రహ్మోత్సవ కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారు, అమ్మవార్లకు పూజలు చేసి ప్రజలందరిని చల్లగా చూడాలని వేడుకున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం నిత్య హోమం, మహాపూర్ణాహుతి పూజలు, 25 కళశాలతో ప్రత్యేకంగా ఉత్సవరులకు అభిషేకం, చక్రవర్తి, పూజా కార్యక్రమాలు ఉంటాయని అర్చకులు లక్ష్మీనారాయణచార్యులు తెలిపారు.

మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న సంఘం బాధ్యులు

నెహ్రూసెంటర్: దేశంలో స్త్రీ, పురుష సమానత్వం కోసం మనువాదానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మన బోయిన అనసూర్య పిలుపునిచ్చారు. ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ వారోత్సవంలో భాగంగా శనివారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనసూర్య మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి మనువాదం పేరుతో పురుషాధిపత్యాన్ని పెంచి పోషించడం కోసం భావవాదంతో పురుషాధిపత్యాన్ని స్థిరీకరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే బాబన్న, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి లింగన్న, పద్మ, రజిత, కవిత, తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోరాట దినంగా జరపాలి

మహబూబాబాద్ రూరల్: బ్రాహ్మణీయ, పితృస్వామిక పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరుతూ పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో ఈనెల 1నుంచి 8 వరకు గ్రామగ్రామాన అంతర్జాతీయ మహిళా పోరాట దినంగా జరపాలని పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు గుజ్జు కృష్ణవేణి పిలుపునిచ్చారు. మండలంలోని రంగశాయిపేట, లక్ష్మీపురం(బి)గ్రామాల్లో శనివారం పోస్టర్ల ఆవిష్కరించారు. విమల, శాంతి, జయమ్మ, జ్యోతి, సుగుణమ్మ, అరుణ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

విజయవంతం చేయాలి

నెహ్రూసెంటర్: ఈనెల 8వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో శనివారం జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎర్రోజు పద్మ, ఎండీ అలీమా, రాణి, మాధవి, గంగ, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ తోటల పరిశీలన

కురవి: మండలంలోని నారాయణపురం గ్రామంలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటలను ఏఈఓ మాలోత్ రమేష్ శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా సాగు వివరాలు, ప్రభుత్వం మంజూరు చేస్తున్న రాయితీలను వివరించారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

కురవి: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 80 మంది పదో తరగతి విద్యార్థులకు కురవికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు బుక్కపరమేశ్వరయ్య ఆయన సతీమణి దివంగత బుక్క వీరమ్మ జ్ఞాపకార్థం పరీక్ష ప్యాడ్లను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జయసాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

బయ్యారం: ఉపాధ్యాయ, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని టీఎస్ సీపీఎస్ఈయూ నాయకులు బాణోత్ రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను శనివారం బయ్యారంలో ఎంఈఓ పూల్‌చంద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు దస్తగిరి, తావుర్య, రాంజీ, లింగరాజు, అరుణ, భద్రు, వెంకన్న, రామ్, లింగ్యానాయక్ పాల్గొన్నారు.

ఐకేపీ భవనం పరిశీలన

కురవి: మండల కేంద్రంలో నూతన ఐకేపీ, ఈజీఎస్ భవనాన్ని నిర్మించగా ఆ భవనాన్ని జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి శనివారం పరిశీలించారు. భవనం పూర్తి కావడంతో ప్రారంభం చేయడానికి సిద్ధం చేశారు. కార్యక్రమంలో ఏపీఎం కిరణ్‌కుమార్, ఏపీఓ యాకాంబ్రం, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ శ్రీనివాస్, రవినాయక్ పాల్గొన్నారు.

గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వెంకన్న



డోర్నకల్: తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా జోగ్యాతండాకు చెందిన ఆంగోత్ వెంకన్న నియమితులయ్యారు. మిర్యాలగూడలో మూడు రోజులపాటు జరిగిన టీజీఎస్ మూడో రాష్ట్ర మహాసభలో ఆయన్ను నియమించారు.

ఇళ్ల కూల్చివేత

మరిపెడ: మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని రామావిలాస్ వీధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఇళ్లు, ప్రహరీలను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కూల్చివేతలను శనివారం ప్రారంభించారు.

మిత్రుడికి ఆర్థిక చేయూత



తొర్రూరు: ఆర్టీసీ కండక్టర్‌గా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటికే పరిమితమైన నాగేశ్వర్‌రావుకు 1984–85 విద్యా సంవత్సరం స్థానిక హైస్కూల్‌లో టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.70 వేలు పోగు చేసి శనివారం డివిజన్ కేంద్రంలోని కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, నాగేంద్రాచారి, సోమయ్య, వెంకన్న, మధు, హరీశ్ పాల్గొన్నారు.

మహిళా సదస్సును జయప్రదం చేయాలి

నెల్లికుదురు: ఈనెల 5న జిల్లా కేంద్రంలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించే మహిళా సదస్సును జయప్రదం చేయాలని సంఘం మండల ప్రధాన కార్యదర్శి సంఘ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈనెల 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాటం దినం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

టాలెంట్ టెస్ట్

మహబూబాబాద్ అర్బన్: ప్రపంచాన్ని జయించాలంటే విద్యార్థులకు కేవలం చదివే మార్గం అని ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ మధు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పరీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేలోత్ సాయికుమార్, డివిజన్ కార్యదర్శి గుగులోత్ సూర్యప్రకాష్, నాయకులు సింహాద్రి, ఉపేందర్, హరి, కృష్ణ, నితిన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శన

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలోని తక్షశిల హైస్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం విద్యార్థులు జానపద, భారత దేశ భక్తి గీతాలు, వివిధ పాటలకు నృత్యాలు ప్రదర్శించి పలువురు విద్యార్థులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అలరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్. దామోదర్‌రెడ్డి, కరస్పాండెంట్ బి. మల్లరెడ్డి, ప్రిన్సిపాల్ షిజియోకొరియాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలపై నిరసన

బయ్యారం: వంట గ్యాస్ ధరలను పెంచడంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని గంధంపల్లిలో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో నాయకులు కిషన్‌నాయక్, సీతారాంరెడ్డి, రవి, రాంబాబు, ఉపేందర్, చారి, రవినాయక్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి

మహబూబాబాద్ రూరల్: హైదరాబాద్ మహానగరంలో టీపీసీసీ వ్యవహారాల ఇన్‌చార్జ్, ఏఐసీసీ కార్యదర్శి మాణిక్ రావు ఠాక్రే ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అశ్వారావుపేట, కొత్తగూడెం నియోజకవర్గాల ఇన్‌చార్జ్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి శనివారం పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడి మృతి

బయ్యారం: మండలంలోని సంతులాల్‌పోడుతండాకు చెందిన సీపీఐ సీనియర్ నాయకులు గుగులోత్ భద్రు శనివారం మృతి చెందాడు. భద్రు మృతదేహాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి విజయ్‌సారథి, మండల కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, పద్మ, వెంకన్న నివాళులర్పించారు.

సంతాప సభ

కేసముద్రం: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో శనివారం ఐఎఫ్‌టీయు ఆధ్వర్యంలో కొత్త మల్లమ్మ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకులు శివారపు శ్రీధర్ మాట్లాడుతూ.. మల్లమ్మ మరణం మార్కెట్ కార్మికోద్యమానికి తీరనిలోటన్నారు. సంఘం ఏరియా అధ్యక్షుడు రాజు, వెంకన్న, సూరయ్య, రమేష్, సంజీవ, సురేష్ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లకు అండగా ఉంటాం..



చెక్కు అందజేస్తున్న హుస్సేన్

డోర్నకల్: ఫొటోగ్రాఫర్ల కుటుంబాలకు అసోసియేషన్ నుంచి అండగా ఉంటామని ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కె హుస్సేన్ పేర్కొన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వడ్డెబోయిన శ్రీనివాస్ కుటుంబానికి శనివారం కుటుంబ భరోసా పథకం కింద రూ.1,40,000 విలువైన చెక్కును శ్రీనివాస్ సతీమణి మానసకు అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి దయాకర్‌రావు, కోశాధికారి సత్యనారాయణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేష్, వెంకన్నాచారి, ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

నెహ్రూసెంటర్: దేశంలో రోజురోజుకు పెరుగుతున్న ఫాసిస్టు ప్రమాదాన్ని ప్రజలకు అర్థం చేయించడంలో భాగంగా సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మార్చి 10న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి చంద్రన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సదస్సు వాల్ పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజాపంథా జిల్లా నాయకులు కొత్తపల్లి రవి, ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య, అనిల్, పాపారావు, యాకయ్య పాల్గొన్నారు.

చేయూతనివ్వాలి

తొర్రూరు రూరల్: పేద బిడ్డల విద్యకు చేయూతనివ్వాలని లయన్స్ క్లబ్ సేవా తరుణి అధ్యక్షురాలు వజినెపల్లి దీప కోరారు. లయన్స్ సేవా తరుణి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని గుర్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మోత్కూరి రవీంద్రాచారి, ఎంపీటీసీ మేరుగు మాధవి, హెచ్‌ఎం భాస్కరాచారి పాల్గొన్నారు.

ఖబ్రస్తాన్ స్థలంపై వివాదం

డోర్నకల్: మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన షేక్ జాన్‌బీ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి అంత్యక్రియలకు ఖబ్రస్తాన్ లేకపోవడంతో శనివారం కుటుంబ సభ్యులతోపాటు బంధువులు ఆందోళనకు దిగారు. అమ్మపాలెం గ్రామ సమీపంలో కొన్నేళ్ల క్రితం 571వ సర్వే నంబర్‌లో ముస్లింల ఖబ్రస్తాన్ కోసం స్థలం కేటాయించారు. కొద్ది రోజుల క్రితం అధికారులు మున్సిపాలిటీకి ఈ స్థలం కేటాయిండంతో ఇక్కడ నర్సరీని ఏర్పాటు చేశారు. ఖబ్రస్తాన్ స్థలాన్ని నర్సరీకి కేటాయించడంపై గతంలో ముస్లింలు వ్యతిరేకించారు. మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరావు, మేనేజర్ ఉదయ్‌కుమార్, ఎస్సైలు రవికుమార్, శ్యాంసుందర్ నర్సరీ వద్దకు చేరుకొని నర్సరీ సమీపంలో కొంత స్థలాన్ని చూపగా అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు అంగీకరించడంతో వివాదం సద్దుమణిగింది. కార్యక్రమంలో వక్ఫ్ ప్రొడక్షన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు అఖిల్‌ఖాన్, సీపీఎం నాయకుడు యు.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.